RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews

https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్: చెరుకు ఉపేందర్ | గురువారం 3 అక్టోబర్ 2024

సంపుటి: 2 | సంచిక: 143 | పేజీలు: 4 | వెల: రూ.5/-



## మహాత్ముడికి ఘన నివాళి

రాజ్‌ఘాట్ వద్ద రాష్ట్రపతి, ప్రధాని నివాళి

2లో..

# సమంత విడాకులకు కేటీఆరే కారణం!

## సినిమా వాళ్లకు డ్రగ్స్ అలవాటు చేసిన ఘనుడు

### మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు



హైదరాబాద్, అక్టోబర్ 2 (ప్రభాత సూర్యుడు): అక్కినేని హీరో నాగచైతన్య, హీరోయిన్ సమంత విడిపోవడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే కారణమని మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌కు హీరోయిన్ల జీవితాలతో ఆడుకోవడం అలవాటని.. వారికి డ్రగ్స్ అలవాటు చేసింది ఆయనేనని ఆరోపించారు. బాపూఘాట్ లో గాంధీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'కేటీఆర్ కు తల్లి అక్క, చెల్లి లేరా. హీరోయిన్ల జీవితాలతో కేటీఆర్ ఆడుకున్నారు. మత్తుపదార్థాలు అలవాటు చేశారు. వాళ్ల ఫోన్లు ట్యాప్ చేశారు. చాలా మంది హీరోయిన్లు త్వరగా పెళ్లిళ్లు చేసుకుని సినిమా ఇండస్ట్రీ నుంచి తప్పుకోవడానికి ఆయనే కారణం. ఆయన డ్రగ్స్‌కు అలవాటుపడి వాళ్లకూ అలవాటు చేశారు. రేవ్ పార్టీలు చేసుకుని వాళ్లని బ్లాక్ మెయిల్ చేశారు. ఈ విషయం సినీ ఇండస్ట్రీలో ఉన్న అందరికీ తెలుసు. బీఆర్ఎస్ దొంగ ఏడుపులు మాకవసరం లేదు. హరీశ్ రావు మనస్సున మనిషిగా స్పందించారు. నాపై ట్రోలింగ్ జరిగినప్పుడు ఎందుకు స్పందించలేదు. మంత్రి సీతక్క, మేయర్ గద్వాల విజయలక్ష్మిపై ..మిగతా 2లో

## 24 గంటల్లో మంత్రి సమాధానం చెప్పాలి

### కొండా సురేఖకు కేటీఆర్ లీగల్ నోటీస్

హైదరాబాద్, అక్టోబర్ 2 (ప్రభాత సూర్యుడు): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రి కొండా సురేఖ మధ్య చిచ్చు మరింత రాజుకుంటుంది. ఫోన్ ట్యాపింగ్, నాగార్జున కుటుంబ విషయంపై కొండా సురేఖ అసత్య ఆరోపణలు చేశారంటూ కేటీఆర్ మండిపడ్డారు. ఏకంగా లీగల్ నోటీసులు పంపారు. కొండా సురేఖ బహిరంగ క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ నాగచైతన్య, సమంతలపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. ఆమె వ్యాఖ్యలను అక్కినేని నాగార్జున, అమల, నాగచైతన్య, సమంత సహా పలువురు సినీ ప్రముఖులు తీవ్రంగా ఖండించారు. సురేఖపై చర్యలు తీసుకోవాలంటూ రాహుల్ గాంధీకి అమల ఫిర్యాదు చేశారు. మరోవైపు కేటీఆర్ కూడా కొండా సురేఖ మాటలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో లీగల్ నోటీసును పంపించారు. కేవలం రాజకీయ కక్షతోనే, రాజకీయాల ప్రయోజనం కోసమే తన పేరును వాడుకుంటున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఒక మహిళ అయి ఉండి ఇంకో మహిళ ..మిగతా 2లో





### ప్రపంచ పర్యాటక క్షేత్రంగా

# అవధూత దత్తపీఠం

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్ష

హైదరాబాద్, అక్టోబర్ 2 (ప్రభాత సూర్యుడు): అవధూత దత్తపీఠం ప్రపంచ పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చెందాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. హైదరాబాద్ దుండిగల్‌లోని అవధూత దత్తపీఠంలో దత్తమండపం ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం మాట్లాడారు. 'గతంలో ఇదే ప్రాంతానికి పార్లమెంట్ సభ్యుడిగా ప్రాతినిథ్యం వహించా. ఇక్కడి నుంచే తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం కలిగింది. ఈ ఆశ్రమం పెద్ద ఎత్తున అభివృద్ధి చెంది ప్రపంచ పర్యాటక క్షేత్రంగా మారి ప్రజలందరికీ ఉపయోగపడాలని ఆకాంక్షిస్తున్నా. మైసూర్‌లో నిర్వహించాల్సిన కార్యక్రమం దుండిగల్‌లో జరిపించడం స్వామివారు తీసుకొన్న గొప్ప నిర్ణయం. ఈ నిర్ణయం ప్రజలందరికీ ప్రయోజనకారిగా ఉండాలని భావిస్తున్నా' అని సీఎం అన్నారు. దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామిజీ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### డిజిటల్ హెల్త్ కార్డు

# ప్రొఫైల్ రూపకల్పన

### 238 ప్రాంతాల్లో నేటి నుంచి పైలట్ సర్వే

నేడు ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, అక్టోబర్ 2 (ప్రభాత సూర్యుడు): కుటుంబ డిజిటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్ రూపకల్పన పక్రియను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్నది. ఈ మేరకు డిజిటల్ హెల్త్ కార్డును అమల్లోకి తీసుకుని రాబోతున్నది. ఎలాంటి భేదాలు లేకుండా ప్రజలందరికీ హెల్త కార్డుల వివరాలు పొందు ..మిగతా 2లో



### శ్రీవారిని దర్శించుకున్న

# పవన్ కళ్యాణ్

### అనంతరం ప్రాయశ్చిత్త దీక్ష విరమణ

వేదాశీర్వచనం చేసిన పండితులు

కూతుళ్లతో కలసి తిరుమల శ్రీవారి దర్శనం

చిన్నకూతురుతో డిక్లరేషన్ ఇచ్చిన పవన్

తిరుమల, అక్టోబర్ 2 (ప్రభాత సూర్యుడు): డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన పవన్... దీక్ష విరమణ కోసం తిరుమలకు వచ్చారు. మంగళవారం కాలిబాటన తిరుమలకు వచ్చిన ఉపముఖ్యమంత్రి బుధవారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు. తన ఇద్దరు కుమార్తెలతో కలిసి మహాద్వారం గుండా ఆలయంలోకి పవన్ ప్రవేశించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఆయనకు టీటీడీ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం తన ఇద్దరు కుమార్తెలతో కలిసి పవన్ శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం సమయంలో వారాహి డిక్లరేషన్ బుక్‌ను స్వామి వారి పాదాల వద్ద ఉంచి ఆశీస్సులు పొందారు. ఆ పుస్తకాన్ని చేత పట్టుకొని ఆలయం వెలుపల విరీడియాకు ప్రత్యేకంగా చూపించారు. సనాతన ధర్మానికి సంబంధించిన అంశాలతో బుక్‌ను రూపొందించినట్లు ..మిగతా 2లో

# ఫ్యూయల్ సెల్ పరిశ్రమల ఏర్పాటు

### జపాన్ కంపెనీలకు ఆహ్వానం

ఇకపై ఆర్టీసీలో అన్ని ఎలక్ట్రిక్ వాహనాలే !

జపాన్‌లో రెండోరోజు బిజీగా భట్టి



జపాన్, అక్టోబర్ 2 (ప్రభాత సూర్యుడు): తెలంగాణలో పెద్ద ఎత్తున సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. జపాన్ దేశంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా భట్టి విక్రమార్క బుధవారం తోషిబా ప్రధాన కార్యాలయం , పరిశ్రమల సందర్శన, ఫ్యూయల్ సెల్ విభాగాలఏర్పాటు, తదితర అంశాలపై సమావేశాలతో బిజీ బిజీగా గడిపారు ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ . సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ పెద్ద సంఖ్యలో కావలసి ఉందని, అలాగే రానున్న కాలంలో ఫ్యూచర్ సిటీలో ఫ్యూయల్ సెల్ టెక్నాలజీ వినియోగం ఎక్కువగా ఉంటుందని , కనుక రాష్ట్రంలో సంబంధిత యూనిట్ లను ఉమ్మడి భాగస్వామ్యంతో ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని అయన సోలార్ కంపెనీ ప్రతినిధులను కోరారు. విద్యుత్ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించే ఆధునిక జనరేటర్లు, విద్యుత్ పొదుపు మరియు నిల్వ ఉత్పత్తులు, విద్యుత్ వాహనాల బ్యాటరీలు, సంబంధిత సేవలు తెలంగాణలో అవసరమై ఉన్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పెట్టుబడులతో తరలి రావాలని ఆయన సూచించారు. తెలంగాణను ఎలక్ట్రానిక్ ..మిగతా 2లో

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా లంగర్ హౌస్ లోని బాపు ఘాట్ వద్ద నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రులు



## దయచేసి చిన్నచూపు చూడకండి

### స్పందించిన నటి సమంత



హైదరాబాద్, అక్టోబర్ 2 (ప్రభాత సూర్యుడు): తెలంగాణ మంత్రి కొండ సురేఖ చేసిన వ్యాఖ్యలపై హీరోయిన్ సమంత స్పందించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో సుధీర్ఘ నోట్ షేర్ చేశారు. తన వ్యక్తిగత విషయం గురించి మాట్లాడటం మానేయాలని అన్నారు. స్త్రీగా ఉండేందుకు.. బయటకు వచ్చి నిలబడి పోరాడేందుకు చాలా ధైర్యం కావాలని.. ఈ ప్రయాణం తనను మార్చిందుకు గర్వపడుతున్నానని అన్నారు. ఇతరుల వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడేటప్పుడు బాధ్యతగా ఉండాలని అన్నారు. "నా విడాకులు వ్యక్తిగత విషయం, దాని గురించి ఊహాగానాలు చేయడం మానుకోవా లని నేను అభ్యర్థిస్తున్నాను. స్త్రీగా ఉండటానికి, బయటకు వచ్చి నిలబడి పోరాడటానికి.. చాలా ధైర్యం, బలం కావాలి. కొండా సురేఖ గారూ, ఈ ప్రయాణం నన్ను మార్చినందుకు గర్వపడుతున్నాను. దయచేసి చిన్నచూపు చూడకండి. ఒక మంత్రిగా మీ మాటలకు వాల్యూ ఉందని మీరు గ్రహించారని ఆశిస్తున్నాను. వ్యక్తుల వ్యక్తిగత విషయాల పట్ల మాట్లాడేటప్పుడు బాధ్యతగా, గౌరవంగా ఉండాలని నేను మిమ్మల్ని వేడుకుంటున్నాను. నా విడాకులు పరస్పర అంగీకారం, సామరస్య పూర్వకంగా జరిగాయి. ఎటువంటి రాజకీయ కుట్ర ప్రమేయం లేదు. దయచేసి నా పేరును రాజకీయ పోరాటాలకు దూరంగా ఉంచగలరా ? నేను ఎప్పుడూ రాజకీయాలకు అతీతంగా ఉంటాను. అలానే ఉండాలని కోరుకుంటున్నానౌసమంత" అంటూ ఇన్ స్టాలో స్టోరీ పోస్ట్ చేసింది సమంత.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

ప్రభాత సూర్యుడు పత్రిక చీఫ్ ఎడిటర్ కస్తా శంకర్రావు ఇద్దరు కోడళ్ళు, కస్తా మౌనిక కిరణ్ కుమార్, కస్తా రమ్య కళ్యాణ్ కుమార్



బతుకమ్మలు ప్రారంభమైన రోజు సందర్భంగా ఈరోజు ఎంగిలిపువ్వు బతుకమ్మను పేర్చి, ఆడి, ఇంటికి కొద్ది దూరంలో ఉన్న సాకి చెరువులో బతకమ్మలను నిమజ్జనం చేసిన పటాన్ చెరువు కస్తా కుటుంబము వారి పెద్ద కోడలు కస్తా మౌనిక కిరణ్ కుమార్ చిన్న కోడలు కస్తా రమ్య కళ్యాణ్ కుమార్‌లు

- ప్రభాత సూర్యుడు

# సమంత విడాకులకు కేటీఆరే కారణం!

మొదటి పేజీ తరువాయి...



అసభ్యకర పోస్టులు పెట్టారు. ఐదేళ్లు బీఆర్ఎస్‌లో పనిచేశా.. నా వ్యక్తిత్వం అందరికీ తెలుసు. అసభ్యకరంగా పోస్టులు పెట్టినవారిపై ఫిర్యాదు చేశాం. రాజకీయ విలువలు దిగజారిపోయాయి. ప్రభుత్వం తప్పు చేస్తే ఎత్తిచూపాలి. వ్యక్తిత్వం దెబ్బతీసేలా ప్రవర్తించవద్దు. దుబాయి నుంచి నాలుగు సోషల్ మీడియా అకౌంట్లతో నాపై ఫేక్ పోస్టులు పెడుతున్నారు'అని సురేఖ అన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా తాను మెదక్ వెళ్లినప్పుడు.. చేనేత కార్మికుల సమస్యలను చెబుతూ.. బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు గౌరవ సూచకంగా తనకు ఒక నూలు దండ వేస్తే.. దాన్ని బీఆర్ఎస్ సోషల్ మీడియా అసభ్యకరంగా ట్రోల్ చేసిందంటూ మంత్రి కొండా సురేఖ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ ట్రోలింగ్ చూసి గడిచిన రెండ్రోజులుగా తనకు అన్నం సహించడం లేదని, నిద్ర పట్టట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కేటీఆర్, హరీశ్‌రావు ఇంట్లో ఆడవాళ్లపైనా ఇలాంటి ట్రోలింగ్ చేస్తే వారికెలా ఉంటుందని ప్రశ్నించారు. రఘునందన్‌రావు తనకు సోదర సమానుడని, ఆయన తనకు ఫోన్ చేసి బాధపడ్డారని వెల్లడించారు. తనపై అసభ్యకరంగా పెట్టిన పోస్టులో డీపీ హరీశ్‌రావుది ఉందన్నారు. తనపైన జరిగిన ట్రోలింగ్‌కు హరీశ్, కేటీఆర్‌లు క్షమాపణ చెప్పాలన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా ఇకపైన ఇలా ట్రోలింగ్‌లు చేస్తే క్షమించేది లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు.. కేటీఆర్ బట్టలు విప్పించి బజారున ఉరికిస్తరని హెచ్చరించారు. తనపై అసభ్యకరంగా పెట్టిన పోస్టుపైన సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశామని, సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికీ తీసుకెళ్లామని చెప్పారు. కాగా.. మీడియా సమావేశం ముగిసేలోపు సురేఖ పలుమార్లు భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు. ఇటు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ స్పందిస్తూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ నేతలపైన సోషల్ మీడియా ద్వారా బీఆర్ఎస్ నేతలు దాడులు చేస్తున్నారని, ఈ వర్గాలు కన్నెర్ర చేస్తే వారెక్కడుంటారని ప్రశ్నించారు. సురేఖపై పోస్టులను కేటీఆర్ ఎందుకు ఖండించలేదని నిలదీశారు. కాగా, కొండా సురేఖపై ట్రోలింగ్‌లను నిరసిస్తూ తెలంగాణ భవన్ ముట్టడికి కాంగ్రెస్ ఇచ్చిన పిలుపు ఉద్రిక్తతకు దారి తీసింది. తెలంగాణ భవన్ వద్ద దిష్టిబొమ్మ దహనం చేసేందుకు యత్నించిన కాంగ్రెస్ కార్యకర్తలను బీఆర్ఎస్ నేతలు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అయితే కొండా సురేఖపై అసభ్యకర పోస్టులు పెట్టడాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఖండించారు. మహిళలపై గౌరవించాలని హితవుపలికారు.



## గాంధీ జయంతి కార్యక్రమం పురస్కరించుకొని వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు సత్యం బాబు

కల్లూరు –ప్రభాత సూర్యుడు: కల్లూరు నగర పంచాయితీ పరిధిలో గాంధీ జయంతి సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పిం కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు. ఈ వేడుకలో ఏనుగు సత్యం బాబు మాట్లాడుతూ అహింసా అనే ఆయుధంతో ఆంగ్లేయులను తరిమికొట్టిన సమరయోధుడు అని, యావత్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రదాత, సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాదిమంది భారతీయులకు స్వేచ్ఛ, స్వాతంత్రం అందించిన జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో కల్లూరు మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నిరజా ప్రభాకర్ చౌదరి,బాగం ప్రభాకర్ చౌదరి,ఆళ్లకుంట నరసింహా రావు,మట్టా రామకృష్ణ, తోట సుబ్బారావు,తదితర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మహాత్ముడికి ఘనంగా నివాళి

న్యూఢిల్లీ, అక్టోబర్ 2 (ప్రభాత సూర్యుడు): జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆయనకు నివాళులర్పించారు. బుధవారం ఉదయం దిల్లీలోని గాంధీ స్మారకం రాజ్‌ఘాట్ వద్దకు వెళ్లి మహాత్ముడికి అంజలి ఘటించారు. అంతకుముందు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రధాని ఆయనకు నివాళులర్పించారు. సత్యం, సామరస్యం, సమానత్వం అనే సిద్ధాంతాలతోనే బాపూజీ జీవితం గడిచింది. ఆయన ఆదర్శాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిని ఇస్తాయని గాంధీజీని గుర్తుచేసుకున్నారు. ఆయనతో పాటు పలువురు ప్రముఖులు రాజ్‌ఘాట్ వద్ద జాతిపితకు నివాళులర్పించారు. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా, దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ తదితరులు మహాత్ముడి సేవలను స్మరించుకున్నారు.

## డిజిటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్ రూపకల్పన

మొదటి పేజీ తరువాయి...

పర్చునుంది. ఈ మేరకు గురువారం పైలెట్ ప్రాజెక్ట్‌ను సిఎం రేవంత్ ప్రారంభిస్తారు. మరోవైపే ఈ అంశంపై చర్చించిన రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి హెల్త్ ప్రొఫైల్ రూపొందించి, ప్రత్యేక నంబరుతో స్మార్ట్ కార్డులివ్వనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు 119 నియోజకవర్గాల్లోని 238 ప్రాంతాల్లో పైలట్ సర్వే నిర్వహిస్తున్నారు. పైలట్ ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభిస్తారు. అత్యంత ప్రాముఖ్యం కలిగిన ఈ కార్డుల కోసం పొరపాట్లకు తావు లేకుండా వివరాలు నమోదు చేయించాలని కలెక్టర్లను ఇప్పటికే ఆదేశించారు. నియోజకవర్గంలో ఒక పట్టణ, ఒక గ్రామీణ ప్రాంతాన్ని ఎంచుకుని ఎన్యుమరేషన్ చేపడతారు.. ఒకవేళ పూర్తిగా అర్బన్ ప్రాంతమైతే రెండు వార్డులు/డివిజన్లు ఎంచుకుంటారు. ప్రతి నియోజకవర్గానికి ఆర్డీవో స్థాయి, జోనల్ కమిషనర్ స్థాయి అధికారులను, మండలానికైతే ఒక తహసీల్దారును ప్రత్యేకాధికారులుగా నియమించారు. కుటుంబసభ్యుల వివరాల నమోదు, మార్పుచేర్పుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా డిజిటల్ సర్వేకు అధికారులు రంగం సిద్ధం చేశారు.

## 24 గంటల్లో మంత్రి సమాధానం చెప్పాలి

మొదటి పేజీ తరువాయి...

పేరును, పేరును వాడుకొన వారి వ్యక్తిత్త హనానికి పాల్పడటం దురదృష్టకరమన్నారు. అసలు తనకు సంబంధమే లేని అంశాలపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు అసత్యమైవంటూలీగల్ నోటీసులో పేర్కొన్నారు. కేటీఆర్ మంత్రిగా పనిచేస్తున్న కాలంలో ఫోన్ టాపింగ్ చేశారంటూ సురేఖ చేసిన వ్యాఖ్యలతో పాటు, నాగచైతన్య సమంత విడిపోవడానికి ప్రధాన కారణం కేటీఆర్ అంటూ కొన్ని దుర్వేశపూర్వక వ్యాఖ్యలు చేశారు కొండా సురేఖ. దీంతో కేవలం తన గౌరవానికి భంగం కలిగించాలన్న ఉద్దేశ్యంతోనే కొండ సురేఖ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని లీగల్ నోటీసులో కేటీఆర్ పేర్కొన్నారు. ఒక మంత్రిగా కొండా సురేఖ తన మంత్రి హోదాను దుర్వినియోగం చేశారన్నారు. ఎలాంటి సాక్షాలు లేకుండా కొండా సురేఖ చేసిన అసత్య పూరిత వ్యాఖ్యలు, దురుద్దేశ పూరిత మాటలు మీడియా, సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచురితం అయ్యాయన్నారు. ఎలాంటి సాక్షాదారాలు చూపించకుండా అడ్డగోలుగా మాట్లాడిన కొండ సురేఖ ఒక మంత్రి అని, ఆమె చేసిన వ్యాఖ్యలను సాధారణ ప్రజలు నిజాలుగా భ్రమపడేఅవకాశం ఉందని కేటీఆర్ పంపిన లీగల్ నోటీసులు పేర్కొన్నారు. ఒక మంత్రిగా తన సహచర అసెంబ్లీ సభ్యుడు అని సోయి కూడా లేకుండా కొండా సురేఖ మాట్లాడడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. గతంలో ఇవే అడ్డగోలు మాటలు మాట్లాడిన కొండా సురేఖకు ఈ సంవత్సరం నాలుగవ నెలలో నోటీసులు పంపించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇలాంటి అవాంఛనీయ వ్యాఖ్యలు చేసిన కొండా సురేఖకు భారత ఎన్నికల సంఘం గట్టి హెచ్చరిక చేసిందని అయినా ఇలాంటి దురుద్దేశపూర్వక ఒక వ్యాఖ్యలను కొనసాగిస్తున్నరన్నారు కొండ సురేఖ ప్రణాళికబద్ధంగా కావాలనే పదేపదే అవే అబద్దాలను తన వ్యక్తిత్వాన్ని తగ్గించడం కోసం, నష్టపరచడం కోసం చేస్తుందన్నారు. కొండా సురేఖ ఈరోజు చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని తన లీగల్ నోటీసులు డిమాండ్ చేశారు. దీంతోపాటు అబద్దాలు, అసత్యాలు దురుద్దేశపూర్వకంగా మాట్లాడినందుకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. భవిష్యత్తులోనూ ఇలాంటి దురుద్దేశపూర్వక, చిల్లర మాటలు మాట్లాడవద్దని సూచించారు. 24 గంటల్లోగా కొండా సురేఖ క్షమాపణ చెప్పకుంటే చట్ట ప్రకారం పరువు నష్టం దావాను వేయడంతో పాటు క్రిమినల్ కేసులను కూడా వేస్తానని హెచ్చరించారు.

## ఫ్యూయల్ సెల్ పరిశ్రమల ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి...

హబ్ గా మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఫ్యూచర్ సిటీలో గ్రీన్ ఎలక్ట్రికల్ వెహికల్స్ కి అగ్రస్థానం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆర్టీసీ బస్సులు అన్నీ ఎలక్ట్రిక్ వాహనాలుగా రూపుదిద్దాలని భావిస్తున్నామని, ఈ నేపథ్యంలో తోషిబా సేవలు అవసరమవుతాయన్నారు. అలాగే సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా బొగ్గుతో పాటు లిథియం వంటి ఇతర ఖనిజ తవ్వకాల లోనికి ప్రవేశించనున్నదని, లిథియం బ్యాటరీల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న తోషిబా సింగరేణితో కలిసి ముందుకు పోవచ్చని సూచించారు. టోక్యో నగరం నుండి బయలుదేరి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రముఖ బహుళ జాతి ఎలక్ట్రానిక్ , ఎలక్ట్రికల్ ఉత్పత్తుల దిగ్గజ కంపెనీ తోషిబా వారి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు . తోషిబా ఎనర్జీ సిస్టమ్స్ అండ్ సొల్యూషన్స్ ఉన్నతాధికారి హిరోషి కనేట, వైస్ ప్రెసిడెంట్ షిగే రిజో కవహర, కనేట తదితర ఉన్నతాధికారులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి, అధికారులకు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తోషిబా ఉత్పత్తుల సేవలను వారు వివరించారు. ప్రధానంగా ఎలక్ట్రానిక్ వస్తువుల ఉత్పత్తి కంపెనీ అయిన తోషిబా ఇప్పుడు పర్యావరణహిత సోలార్ ఉత్పత్తులలో అగ్రగామిగా ఉందని వివరించారు. ముఖ్యంగా, సోలార్ విద్యుత్తులో వినియోగించే ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ తయారీ, ఫ్యూయల్ సెల్ ,బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీ, శక్తివంతమైన జనరేటర్లు, జీరో కార్బన్ ఎమిషన్ టెక్నాలజీలను వృద్ధి చేశామని సంబంధిత వివరాలను తెలిపారు.

తోషిబా ఫ్యూయల్ సెల్ తయారీ యూనిట్ ను సందర్శించారు. న్యూక్లియర్ పవర్, థర్మల్ పవర్ ఉత్పత్తిలో వినియోగించే టర్బైన్లు, జనరేటర్ల తయారీ యూనిట్ ని పరిశీలించారు. ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్, ఇతర బ్యాటరీల తయారీ విధానాన్ని పరిశీలించారు.

భట్టి విక్రమార్క సూచన మేరకు తోషిబా అధికారులు స్పందిస్తూ భారతదేశంలో కేవలం మూడు రాష్ట్రాల్లో మాత్రమే తాము తమ యూనిట్లను ప్రారంభించామని, దీనిలో తెలంగాణ ప్రముఖమైందన్నారు. తెలంగాణ రాష్ట్రం పరిశ్రమల స్థాపనకు, వ్యాపార విస్తరణకు ఎంతో అనుకూలంగా ఉన్నందున స్వయంగా కానీ రాష్ట్ర ప్రభుత్వంతో ఉమ్మడి భాగస్వామ్యంతో కానీ ఇక్కడ తమ పరిశ్రమలను విస్తరించేందుకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుత ఈవీ వెహికల్స్ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింతగా పెంచుతామని, ప్లాంట్ విస్తరణకు ప్రయత్నిస్తామని తోషిబా అధికారులు తెలిపారు. అనంతరం భట్టి విక్రమార్క మల్లు , ఇతర అధికారుల బృందం సాయంత్రం బుల్లెట్ ట్రైన్ ద్వారా అక్కడికి సుమారు 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒసాకా పట్టణానికి బయలుదేరింది. అక్కడ ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ పానాసోనిక్ ప్రధాన కార్యాలయాన్ని, పరిశ్రమల్ని సందర్శించారు. ప్రజా రవాణా వ్యవస్థలో జపాన్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందనిభట్టి విక్రమార్క పేర్కొన్నారు. టోక్యో నగరం నుంచి ఆయన బుల్లెట్ ట్రైన్ లో మధ్యాహ్నం ఒసాకా పట్టణానికి బయలుదేరారు. 700 కిలోమీటర్ల పొడవైన ఈ రైలుమార్గాన్ని కేవలం కేవలం 2 గంటల 20 నిమిషాలలో బుల్లెట్ ట్రైన్ ద్వారా చేరుకున్నారు. ప్రయాణం ఎంతో సౌకర్యవంతంగా సాగిందని, ట్రైన్ లో సౌకర్యాలు ఎంతో బాగున్నాయని ఈ తరహా రవాణా వ్యవస్థను తెలంగాణలో కూడా అభివృద్ధి పరచడానికి పూనుకోవాలని రైల్వే శాఖను కోరనున్నట్లు భట్టి పేర్కొన్నారు. ఈ పర్యటనలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్, భారత రాయబార కార్యాలయ అధికారులు బన్సల్ , దేవజాని ఈ సందర్శనలో పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్

మొదటి పేజీ తరువాయి...

సమాచారం. గురువారం వారాహి సభలో పుస్తకంలోని అంశాలను ప్రజలకు డిప్యూటీ సీఎం తెలియజేయనున్నారు. దర్శనం తర్వాత అన్నదానం కేంద్రం వద్దకు చేరుకున్నారు. అన్నప్రసాదంలో అన్నప్రసాదాన్ని పవన్ స్వీకరించారు. అన్నదానంలో తనిఖీలు ముగించి

అక్కడి నుంచి గాయత్రి నిలయానికి పవన్ కళ్యాణ్ బయలుదేరి వెళ్లారు. కాగా.. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పెద్ద కూతురు ఆధ్య, కుమారుడు అఖిరా నందన్ తరచూ వీరిడియా ముందుకు రావడంతో వారిద్దరూ అందరికీ సుపరిచితమే. అయితే పవన్ తన చిన్న కుమార్తె పలీనా అంజని కొణిదెలను మాత్రం తొలిసారి వీరిడియా ముందుకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పలీనా అంజని తిరుమల శ్రీవారి దర్శనానికి డిక్లరేషన్ ఇచ్చారు. పలీనాతో డిక్లరేషన్ పత్రాలపై పవన్ సంతకాలు చేయించారు. టీటీడీ ఉద్యోగులు తీసుకువచ్చిన డిక్లరేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. అయితే పలీనా అంజని మైనర్ అయినందున తండ్రిగా పవన్ కళ్యాణ్ కూడా ఆ పత్రాలపై సంతకాలు చేశారు. మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనలో వీరిడియాపై టీటీడీ ఆంక్షలు విధించింది. ఆలయం వద్ద గొల్లమండపంకే వీరిడియాను పరిమితం చేసింది. పవన్ కళ్యాణ్ ఆలయం వెలుపలకి వచ్చిన సమయంలోనూ వీరిడియాను బయటకు రాకుండా టీటీడీ అధికారులు అడ్డుకున్నారు. అటు అన్నదాన సముదాయంలోకి వీరిడియాకు నో ఏంట్రీ విధించారు. ఈ క్రమంలో టీటీడీ, భద్రతా సిబ్బంది తీరుకు నిరసనగా వీరిడియా ప్రతినిధులు ఆందోళనకు దిగారు... కాగా.. ప్రాయశ్చిత్త దీక్షను విరమించేందుకు నిన్న మధ్యాహ్నమే పవన్ తిరుమలకు చేరుకున్నారు. గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరిన పవన్ మధ్యాహ్నం 3.30 గంటలకు రేణిగుంట ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. నడకమార్గం ద్వారా తిరుమలకు వెళ్లాలనుకున్న ఆయన.. ఎయిర్‌పోర్టు నుంచి అలిపిరి పాదాల మండపం వద్దకు చేరుకున్నారు. భద్రతా సమస్య ఉన్న నేపథ్యంలో రోడ్డు మార్గం ద్వారా తిరుమలకు వెళ్లాలని పోలీసులు సూచించారు. దీంతో అలిపిరి నుంచి తిరుపతిలోని శ్రీపద్మావతి అతిథిగృహానికి చేరుకున్నారు. మెట్ల మార్గంలో వెళ్లి దీక్ష విరమించనున్నట్టు ఇదివరకే ప్రకటించడంతో... సాయంత్రం 4.50 ప్రాంతంలో అలిపిరి చేరుకున్నారు. అలిపిరి పాదాల మండపం వద్ద సాష్టాంగ నమస్కారం చేసి పటిష్ఠ భద్రత మధ్య పవన్ కళ్యాణ్ నడక మొదలుపెట్టారు. రెండు మోకాళ్లకు బెల్ట్‌లు (నీ క్యాప్) ధరించారు. అయినప్పటికీ మెట్లు ఎక్కేక్రమంలో పవన్‌లో అలసట కనిపించింది. మధ్యమధ్యలో ఎక్కువ విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చింది. మోకాళ్ల పర్వతం వరకు వేగంగా నడిచారు. అక్కడ కాళ్ల నొప్పి తీవ్రం కావడంతో ఫిజియోథెరపీ తీసుకోవాల్సి వచ్చింది. ఒకదశలో మోకాళ్ల పర్వతం నుంచి వాహనంలో తిరుమలకు వెళతారన్న ప్రచారం జరిగింది. దీనికి అనుగుణంగా సిబ్బందీ అప్రమత్తం అయ్యారు. అయితే, ఏడో మైలు నుంచి నెమ్మదిగా నడుచుకుంటూ రాత్రి 9.20 గంటల ప్రాంతంలో తిరుమలకు చేరుకున్నారు. వాహనాలు సిద్ధంగా ఉంచినప్పటికీ ఆర్టీసీ బస్టాండు వరకు నడిచారు. అప్పటికే అభిమానులు పెద్దఎత్తున చేరుకోవడంతో ఆర్టీసీ బస్టాండు నుంచి వాహనంలో గాయత్రి సదన్‌కు చేరుకున్నారు. రాత్రికి అక్కడే బస చేశారు. ఇదిలా ఉండగా.. తిరుమల లడ్డూ అపవిత్రంపై జనసేన నేతలు ప్రాయశ్చిత్త దీక్షలు చేపట్టారు. ఈ క్రమంలో తిరుమలకు వచ్చిన పవన్ కళ్యాణ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. కుమార్తెలు ఆధ్య, పొలెనా అంజన, దర్శకుడు త్రివిక్రమ్, ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయితో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం ప్రాయశ్చిత్త దీక్షను విరమించారు. గొల్ల మండపంలో పండితులు ఆయనకు వేదాశీర్వచనం చేశారు.

## పనులను గుర్తించి ప్రణాళిక తయారు చేసి ఆమోదించే కార్యక్రమం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న పంచాయతీ స్పెషల్ అధికారి పి వెంకటేశ్వర్లు







కల్లూరు –ప్రభాత సూర్యుడు: మండల పరిధిలో పేరువంచ గ్రామ పంచాయితీ కార్యాలయంలో గాంధీ జయంతి పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించిన పంచాయితీ అధికారులు. గాంధీ జయంతి వేడుకలు అనంతరం నిర్వహించిన గ్రామ సభా కార్యక్రమం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా గ్రామం లో అవసరం ఐనా పనులు గుర్తించి ప్రణాళిక తయారు చేసి వాటిని ఆమోదించి పరిష్కరించే కార్యక్రమం ప్రారంభించిన స్పెషల్ అధికారి పి వెంకటేశ్వర్లు. పంచాయితీ కార్యదర్శి రాజు ఆధ్వర్యంలో ఇటీవల పంచాయితీ సిబ్బందికి తపాలా శాఖ ద్వారా ప్రమాదం భీమా పాలసీ చేయించిన విష్యం తెలిసిందే అట్టి పాలసీ పట్టాలను పి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా పంచాయితీ సిబ్బంది కి అందించే కార్యక్రమం చేసారు కార్యదర్శి రాజు. అనంతరం గ్రామ పంచాయితీ కీ నూతనంగా బదిలీ పైన వచ్చిన ఏ.యన్. యమ్ పద్మా ని గ్రామ పంచాయితీ స్పెషల్ అధికారి పి వెంకటేశ్వర్లు శాలువా కప్పి సన్మానించి స్వాగతం పలికారు చేసారు. అలాగే పంచాయతీ కార్యలయం లో ఏర్పాటు చేసిన ఈ గ్రామ సభ కార్యక్రమం లో స్పెషల్ అధికారి పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామం లో ఉన్న సమస్యలు తెలియచెయ్యండి వాటిని గుర్తించి పరిష్కారం చేద్దాం అనీ తెలపగా గ్రామం పంచాయితీ తరుపున స్పెషల్ అధికారి కీ మరియు పంచాయతీ కార్యదర్శి రాజుకు పేరువంచ పంచాయితీ లో ఉన్న సమస్యలు తెలియచేసినప్రజలు. ఎన్టీఆర్ కాలనీ లో త్రాగు నీటి సమస్య ఎక్కువగా ఉంది వెంటనే స్పందించి ఆర్ అండ్ బి రోడ్డు పక్కన గతంలో లో వేసిన బోరు ని ఫ్లస్ అవుట్ చేయించి దానిలో మోటారు దించి ఎన్టీఆర్ కాలనీ కీ త్రాగు నీరు అంధిచాలి అలాగే ఆర్ అండ్ బి రోడ్డు పక్కనే ఉన్న హ్యాండ్ భోర్ కీ మరమత్తులు నిర్వహించి హ్యాండ్ బోరు ని వాడుక లోకి తీసుకుని రావాలి. పంచాయితీ కార్యాలయం లో ఫ్లోరింగ్ లేదు వెంటనే గదులకు ఫ్లొరింగ్ వేయించాలి, పంచాయితీ కార్యలయం లో టాయిలేటే ఏర్పాటు చెయ్యాలి. అనీ స్పెషల్ అధికారిని మరియు పంచాయితీ కార్యదర్శి రాజు ను కోరిన తాళ్ళూరి సుమన్.

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

యూవ నాయకులు పరిమి భరత్,పప్పుల లక్ష్మినారాయణ గ్రామం లో ఉన్న పలు సమస్యలు పైన మాట్లాడుతూ ఊరిలో ఇప్పటి వరకు మంజూరు ఐనా డబుల్ బెడ్రూమ్ లకు ప్రభుత్వం తరుపున ఇళ్ల పట్టాలు ఇప్పించాలి. ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామం పంచాయితీ లో అన్ని సీసీ రోడ్లు ఇరువైపులా డ్రైనేజ్ లు తీయించాలి. యలమరెడ్డి రంగా రెడ్డి ఇంటి సమీపంలో ఉన్న మురుగు నీటి సమస్య వెంటనే పరిష్కరించాలని అలాగే పంచాయితీ నిధులు కల్పనా లో భాగంగా గ్రామం లో ఉన్న చెరువులు సొసైటీ పరిధి నుండి గ్రామం పంచాయితీ పరిధికి మార్చాలి అనీ దాని ద్వారా చెరువులు పాటలు నిర్వహించి వచ్చిన డబ్బులు పంచాయితీ అభివృద్ధి కీ నిధులు సమాకూరుతాయి, కిరణా షాప్పు మరియు బెల్ట్ షాప్ ల నుండి పన్నులు వసూలు చెయ్యాలి,సెల్ ఫోన్ టవర్ ల నుండి పంచాయితీ కీ ఇచ్చే పన్ను వసూలు చెయ్యాలి కోరినారు .

అలాగే గ్రామ అంగన్వాడీ,ఆశా, ఈ.జి. యస్, గ్రామ దీపికాల ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ పురస్కరించుకొని పండుగ శుభాకాంక్షలు తెలియచేస్తూ బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పి. వెంకటేశ్వర్లు, కార్యదర్శి రాజు, హెల్త్ సూపర్ వైజర్ రామారావు , ఏ.యన్.మ్ పద్మా, సుశీల మరియు అంగన్వాడీ టీచర్ బత్తుల దయావతి, కె.ప్రశాంతి, ఆశా కార్యకర్తలు కొప్పుల ప్రభావతి, రామతులసి, వెంకట నర్సమ్మ, మరియు ఈ.జి.యస్ సిబ్బంది కె.రామిరెడ్డి, గుమ్మా రాణి, గ్రామ దీపిక నీలవేణి మరియు పేరువంచ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కీసర రవీందర్ రెడ్డి, కేసర మోహన్ రెడ్డి,భరత్ పరిమి,జోనబోయిన గోపాల్ రావు,పప్పుల లక్ష్మినారాయణ, నారాయణ రెడ్డి, ఉబ్బన అశోక్, చారి, మరియు పంచాయితీ సిబ్బంది రాచబంటి గోపాల్ రావు, గుమ్మా పుల్లా రావు, పప్పుల వెంకటేశ్వరరావు, ఉబ్బన సురేష్, బట్టు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు



**సత్తుపల్లి-ప్రభాత సూర్యుడు:** గాంధీ జయంతి సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించిన శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్. అనంతరం వారు మాట్లాడుతూ ఆంగ్లేయులను తరిమికొట్టిన సమరయోధుడు అని, యావత్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రదాత, సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాదిమంది భారతీయులకు స్వేచ్ఛ, స్వాతంత్రం అందించిన జాతిపిత మహాత్మా గాంధీ అని గుర్తుకు చేసినారు. అనంతరం సత్తుపల్లి హిందూ శ్మశాన వాటికలో ఫారెస్టు,పోలీసులు అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఏ.సి.పి, సి.ఐ ,పోలీసులు, ఫారెస్ట్ అధికారులు,మున్సిపల్ వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లు,సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళలు,గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



పెద్ద అంబర్పేట్ కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ, కౌన్సిల్ సభ్యులు



ఉత్తమ మున్సిపల్ కార్మికుడికి ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ

**అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు:** పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్ద అంబర్ పేట్, పసుమాముల గ్రామాలలోని గాంధీజీ విగ్రహాలకు మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి తో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా పలు వార్డులలో మొక్కలు నాటి, శ్రమదానం నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వడ్డేపల్లి విద్యావతి విజయేందర్ రెడ్డి, పండుగల జయశ్రీ రాజు, పాశం అర్చన దామోదర్, తొండాపు రోహిణి బ్రహ్మానందరెడ్డి, కందాడ అనుపమ సుప్రసేనారెడ్డి, దండెం కృష్ణారెడ్డి, సిద్దెంకి కృష్ణారెడ్డి, పసుల రాజేందర్, పబ్బతి లక్ష్మణ్, చెవుల హరిశంకర్, మండల కోటేశ్వరరావు మరియు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## గాంధీ జయంతి సందర్భంగా
# పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

**కల్లూరు -ప్రభాత సూర్యుడు:** కల్లూరు మండల పంచాయితీ కార్యలయం నందు గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలదండ వేసి గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఇట్టి గ్రామసభలో గ్రామ అభివృద్ధి ప్రణాళికలు, ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులు గురించి చర్చించడం జరిగింది. మరియు స్వచ్ఛతహి సేవలో భాగంగా ముగ్గురు పారిశుద్ధ్య కార్మికుల్ని సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ దేవి , ఎంపీడీవో చంద్రశేఖర్, ఈవో నాగేశ్వరావు వివిధ శాఖల సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, మేజర్ పంచాయితీ నాయకులు బాగం ప్రభాకర్ చౌదరి, ఆళ్లకుంట నరసింహారావు,గ్రామ ప్రజలు మొదలైన వారు పాల్గొన్నారు.



యూనియన్ సభ్యులకు గుర్తింపు కార్డులను అందజేస్తున్న సిఐ ప్రవీణ్ రెడ్డి

# ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలి

## సరైన పత్రాలుంటేనే వాహనాలు నడపాలి.. లేకుంటే కేసులు పెడతాం: సిఐ ప్రవీణ్ రెడ్డి

**పటాన్ చెరు - ప్రభాత సూర్యుడు:** నిత్యం వాహనాల రద్దీతో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని, ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని పటాన్ చెరు సీఐ ప్రవీణ్ రెడ్డి సూచించారు. పటాన్ చెరు పారిశ్రామిక ప్రాంత డిసిఎం వాహనాల ఓనర్స్ అసోసియేషన్ సమావేశం బుధవారం పట్టణ కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయం ముందు ఉన్న డీసీఎం అడ్డా ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పటాన్చెరు సీఐ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. నిజానికి డీసీఎం డ్రైవర్లే కాదు, ప్రైవేటు వాహనాలు ఉన్న కొందరిలో ఇంట్లో ఉన్న మానసిక ఒత్తిడికి లోనవుతూ వృత్తిపరంగా, ఉద్యోగ పరంగా వాహనాలు నడుపుతున్నారని అటువంటి వారికి మానసికంగా సమస్యలు లేకుండా ఉంటే రోడ్డు ప్రమాదాలు కొంతవరకు అరికట్టవచ్చని అన్నారు. వాహనాలతో డ్రైవింగ్ చేసేవారు తమ తమ ఇంట్లో తమ కోసం కుటుంబ సభ్యులు ఎదురుచూసే వారు ఉంటారనే విషయాన్ని మర్చిపోవద్దని అన్నారు, వాహనాలను, రోడ్లపై ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయవద్దని, ట్రాఫిక్ రూల్స్ ను వాహనదారులు పాటించాలని అన్నారు. తమ తమ వాహనాలకు ఇన్సూరెన్స్, గాని ఫిట్నెస్ గాని ఎప్పటికప్పుడు సరి చూసుకుంటూ ఉండాలని సూచించారు. వాహనదారులు డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం సేవించరాదని, సెల్ ఫోన్ లో మాట్లాడుతూ వాహనాలను నడపరాదని అన్నారు. వాహనాల సరైన పత్రాలు ఉన్నప్పుడే వాహనాలు బయటకి తీసి నడపాలని లేనిచో కేసులు పెడతామని హెచ్చరించారు. అనంతరం సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య మాట్లాడుతూ వాహనాలను నడిపే డ్రైవర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అన్నారు. వెల్ఫేర్ బోర్డు లేకపోవడం వల్ల వాహనాలు నడిపే వాహనదారులకు తీవ్ర ఆర్థిక సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. వెంటనే ప్రభుత్వాలు దీనిపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. దేశ అభివృద్ధిలో, ఉత్పత్తి, రవాణా రంగం కీలకమని అన్నారు ఇటువంటి కీలక రంగాన్ని పెద్ద మనసుతో ఆదుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు గుర్తింపు కార్డులను సిఐ ప్రవీణ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు వాజిద్ అలీ, పాండురంగారెడ్డి, నాగేశ్వరరావు, డీసీఎంల సంఘం డ్రైవర్ల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ తదితరులు హాజరయ్యారు.

# అహింస మార్గమే గాంధీజీ ఆయుధం

## సర్వసేవ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి, ఆందోజు రవీంద్ర చారి



**అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు:** జాతిపిత మహాత్మా గాంధీ 155 జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని రావి నారాయణరెడ్డి కాలనీ ఫేజ్ 3 లో సర్వసేవా సంఘ్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ సైదులు ముదిరాజ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర సర్వ సేవా సంఘ్ ప్రధాన కార్యదర్శి ఆందోజు రవీంద్ర చారి పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవీంద్ర చారి మాట్లాడుతూ..అహింసా మార్గాన్ని ఆయుధంగా మలుచుకొని భారతమాత దాస్య శృంగాలాలను చిందించిన జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. దేశ స్వాతంత్రాన్ని, సాధించిన మహనీయులలో మాహాత్మ గాంధీ ప్రత్యేకమని, అర్థరాత్రి మహిళా ఒంటరి గా క్షేమంగా ఇంటికి వచ్చినప్పుడే నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల యాదిరెడ్డి గారు, అజ్మీర హరిసింగ్ నాయక్, చిర్ర శేఖర్, కేతరాజు నర్సింహా, దేవమ్మ,చాకలి నర్సింహా, వీరేష్, శోభన్, వినోద్ నాయక్, చిన్న తదితరులు పాల్గొన్నారు.



# పండగ పూట పారిశుద్ధ్య లోపం

## పలుమార్లు చెప్పిన పట్టించుకోని ప్రత్యేక పాలనాధికారులు

**ప్రభాత సూర్యుడు - సిద్దిపేట అర్బన్:** గ్రామాల్లో ఆడపడుచులు అక్క చెల్లెలు ఎంతో ఆహ్లాదకరంగా జరుపుకునే అతిపెద్ద పండుగ ఈ బతుకమ్మ పండుగ కానీ ప్రత్యేక పాలన అధికారులు పారిశుద్ధ్యం నిర్వహణలో అలసత్వం చూపెడుతున్నారు పండుగ పూట కూడా గ్రామాల్లో ప్రధాన కూడళ్ల వద్ద ఆడపడుచులు సుందర అలంకరణలతో రెండు చేతులు చప్పట్లు కొడుతూ సంబురంగా జరుపుకునే బతుకమ్మ సంబరాలను, ముక్కున వేలేవేసుకొని ఒక చేత్తో ముక్కు మూసుకుని ఒంటి చేత్తో బతుకమ్మ ఆడే పరిస్థితి గ్రామాల్లో కనబడుతుంది, ఇక చేసేదేమీ లేక గ్రామంలో యువజన సంఘం నాయకులు. తమ ఇంటి ఆడపడుచుల ముఖంలో సంబరాలను చూడాలని తలోచేయి వేసైన తాత్కాలిక పారిశుద్ధ్యం శుభ్రం చేసుకోవడానికి నడుము కట్టారు. ఇది గమనించైనా అధికారులు రానున్న పది రోజుల్లో జరిగే సద్దుల బతుకమ్మ పండగకైన పండుగ ఏర్పాట్లు చేస్తారా లేదా మాకేంటి అని ధోరణిలో వ్యవహరిస్తారా అని వేచి చూడాల్సిందే అంటున్నారు గ్రామల్లో ప్రజలు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
# ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## వేట్టయాన్ యాక్షన్ హంగామా



సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన తాజా చిత్రం 'వేట్టయాన్–ది హంటర్' ట్రైలర్ బుధవారం విడుదలైంది. ఈ సినిమాలో రజనీకాంత్ ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌గా కనిపించనున్నారు. 'జై భీమ్' ఫేమ్ టీజే జ్ఞానవేల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం దసరా సందర్భంగా ఈ నెల 10 ప్రేక్షకుల ముందుకురానుంది. ట్రైలర్ ఆద్యంతం యాక్షన్ అంశాలతో సాగింది. 'క్రైమ్ క్యాన్సర్‌లాంటిది. దానిని పెరగనివ్వకూడదు' 'నన్ను ఏ పోస్టులో తిప్పి కొట్టినా నేను మాత్రం పోలీస్ వాడినే సార్. నా నుంచి వాడిని కాపాడటం ఎవరి వల్లా కాదు' అంటూ రజనీకాంత్ చెప్పిన డైలాగ్స్ హైలైట్‌గా నిలిచాయి. ట్రైలర్‌లో అమితాబ్‌బచ్చన్, రానా, ఫహాద్ ఫాజిల్ పాత్రలను పరిచయం చేసిన తీరు, వారు చెప్పిన డైలాగ్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. రజనీకాంత్ తనదైన ట్కస్టైల్, మేనరిజమ్స్‌తో మెప్పించారు. పోలీస్ వ్యవస్థకు, సంఘ విద్రోహక శక్తులకు మధ్య జరిగే పోరు నేపథ్యంలో సినిమాను తెరకెక్కించారని ట్రైలర్‌ను చూస్తే అర్థమవుతున్నది. లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ నిర్మించిన ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతాన్నందించారు.

# దసరాకు గేమ్ ఛేంజర్ టీజర్

### సంగీత దర్శకుడు థమన్ వెల్లడి



మెగా అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. 'గేమ్ ఛేంజర్ టీజర్ ఎప్పుడు వస్తుందా అని వెయిట్ చేస్తున్న మెగా ఫ్యాన్స్‌కు సాలిడ్ అప్‌డేట్ ఇచ్చాడు థమన్. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్, దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. అయితే ఈ సినిమాను క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇప్పటినుంచే ప్రమోషన్స్ మొదలుపెట్టారు మేకర్స్. ఇందులో భాగంగానే ఇప్పటికే విడుదల చేసిన.. జరగండి జరగండి, రా మచ్చా, మచ్చా సాంగ్‌లు ఆన్‌లైన్‌లో దూసుకుపోతున్నాయి. అయితే ఈ సినిమా నుంచి టీజర్ ఎప్పుడు వస్తుందా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇదే విషయాన్ని అభిమానులు థమన్‌ను అడిగారు. దీనికి సమాధానంగా దసరా కానుకగా రాబోతుందంటూ ప్రకటించాడు. దీంతో అక్టోబర్ 12న ఈ సినిమా టీజర్ రాబోతున్నట్లు తెలుస్తుంది. భారీ బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కియార అద్వానీ కథానాయికగా నటిస్తుండగా.. సునీల్, ఎస్ జే సూర్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## అనుష్క పెళ్లి పీటలు ఎక్కనుందా?

స్టార్ నటి అనుష్క పెళ్లి కుదిరిందా..త్వరలోనే శుభవార్త వెలువడుతుందా.. ఇప్పుడు ఇదే వార్త హాట్ టాపిక్‌గా మారింది. అక్కినేని నాగార్జున నటించిన సూపర్ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసింది మంగళూరు భామ అనుష్కా శెట్టి (. ఆ తర్వాత తెలుగు, తమిళ భాషల్లో స్టార్ హీరోలతో కలిసి నటిస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఓ వైపు గ్లామరస్ పాత్రలు చేస్తూనే మరోవైపు నటనకు ప్రాధాన్యమున్న రోల్స్ చేస్తూ మంచి పేరు సంపాదించింది. అరుంధతి సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ భామ బాహుబలి ఫ్రాంచైజీతో గ్లోబల్ స్టార్ డమ్ సంపాదించుకుంది.బాహుబలి తర్వాత సినిమాలు తగ్గించిన స్వీటీ మరి పెండ్లి పీటలెక్కేదెప్పుడంటూ సోషల్ మీడియాలో చాలాకాలంగా చర్చ నడుస్తుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా దీనికి సంబంధించిన వార్తే నెట్టింట రౌండప్ చేస్తోంది. ఈ భామ త్వరలోనే ఇక ప్రొఫెషనల్ లైఫ్‌కు బ్రేక్ ఇచ్చి వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టేందుకు రెడీ అవుతుందట. తాజా టాక్ ప్రకారం అనుష్క దుబాయ్‌కు చెందిన వ్యాపారవేత్తతో ఏడడుగులు వేయనుందట. అనుష్క కుటుంబసభ్యులు ఈ సంబంధాన్ని కుదిర్చారని, తల్లిదండ్రుల పెండ్లి ప్రతిపాదనకు అనుష్క గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందని వార్తలు వస్తున్నాయి. గతేడాది మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాతో ప్రేక్షకుల ముందు కొచ్చింది అనుష్క. నవీన్ పొలిశెట్టి హీరోగా నటించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది.

# సమంత అందరికంటే ఉన్నతమైన వ్యక్తి : సింగర్ చిన్మయి







టాలీవుడ్ యాక్టర్లు నాగచైతన్య–సమంతపై మంత్రి కొండా సురేఖ చేసిన కామెంట్స్ తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ కామెంట్స్ నేపథ్యంలో ఇప్పటికే నాగార్జున కూడా స్పందిస్తూ.. రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలని, మీ ప్రత్యర్థులని విమర్శించేందుకు వాడుకోకండి అని కోరాడు. రు. దయచేసి సాటి మనుషుల వ్యక్తిగత విషయాలని గౌరవించండని సూచించాడు నాగార్జున. తాజాగా ఈ వ్యవహారంపై సింగర్ చిన్మయి శ్రీపాద ఎక్స్ ద్వారా తనదైన శైలిలో ట్వీట్ చేసింది. దురదృష్టవశాత్తూ చాలా మంది వ్యక్తులు, తెలుగు యూట్యూబ్ ఛానెల్‌లు, మీడియా వ్యక్తులు తమ సొంత మైలేజ్, ఎజెండా కోసం, క్లిక్ బైట్స్, వ్యూయర్‌షిప్‌ను పెంచుకొని డబ్బు సంపాదించడం కోసం సమంత పేరును వాడటం నిజంగా భయానకమైన అనుభవాన్ని తలపిస్తుంది. అందని దృష్టిని ఆకర్షించడానికే వాళ్లు ఆమె లేదా ఆమె పేరు ప్రస్తావించారని ఏదో ఒక రోజు రుజువవుతుంది. ఆమె ఎల్లప్పుడూ అందరికంటే ఉన్నతంగా ఉ ంటుంది. వారంతా తమ సొంత కర్మల ద్వారా దహనం చేయాలని కోరుకోవడానికి నవరాత్రులు మంచి సమయం.. అంటూ ట్వీట్ చేసింది. నాగచైతన్య–సమంత విడాకులకు కేటీఆరే కారణమని మంత్రి సురేఖ చేసిన వ్యాఖ్యలపై నటుడు ప్రకాశ్ రాజ్ కూడా సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. 'ఏంటీ సిగ్గులేని రాజకీయాలు.. సినిమాల్లో నటించే ఆడవాళ్లంటే చిన్నచూపా..? అంటూ ఇప్పటికే తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

Printed, Published and Owned by CHERUKU UPENDER, Printed at Akshaya Printers, H.No:7-83/2, Hanuman Nagar Colony, Kuntloor, Abdullapurmet Mandal, Hayath Nagar, Pin: 501505, Rangareddy District/Hyderabad City, Telangana. Editor: CHERUKU UPENDAR, Publication at HAMSA PUBLICATIONS, H.No: 7-83/2, Hanuman Nagar Colony, Kuntloor, Abdullapurmet Mandal, Hayath Nagar, Pin:501505, Rangareddy District/Hyderabad City, Telangana. E-mail:upendrabbk@gmail.com RNI: TELTEL12215